


"మీరూ ఓ కథ రాయండీ" అని ఈ సరికి చాలాసార్లు చెప్పింది శ్రీమతి. బద్ధకంగా ఉందని, చికాగ్గా ఉందని, నిద్రవస్తోందని— సమయానుకూలంగా ఏదో చెప్పి వాయిదా వేస్తున్నాను...... నేడు మళ్లీ ఈ ప్రస్తావన వచ్చింది.

* * *

ఆమధ్య, మా పక్కవాటాలో ఉన్నాయన రాసిన కథ త్వరలో అచ్చవుతుందని ఒక ఉత్తరం చేరింది వారికి. ఆ ఇల్లాలు మరుక్షణం మా తలుపు తట్టి అమితానందంతో ఆ వార్త చెబుతూ, సొంతం ఆ ఉత్తరం చదివి వినిపించింది. వెన్వెంటనే శ్రీమతి చేతికిచ్చి వెళ్లిపోయింది.

ఆ ఉత్తరం ఇటూ అటూ త్రిప్పి, నావైపు ఆసక్తిగా చూస్తూ: "మీరూ ఓ కథ రాయకూడదుటండీ ?" అని ప్రశ్నించింది.

"కూడదని లేదు కానీ, పడుతుందనే నమ్మకం లేదు" అన్నాను నసుగుతూ.

"కథలురాసి పంపుతూ ఉంటే, దయతలచి ఏదో నాటికి కథ వెయ్యకపోరు." సునాయాసంగా అందామె.

నేను నవ్వి ఊరుకున్నాను.

* * *

ఒక ఆదివారం ఉదయం పరుగున వచ్చిందా ఇల్లాలు. చేతిలో పత్రిక తెరచి ఉంది. విశేషం నాకు గ్రహింపుకు వచ్చింది. ఆమెలోని ఉత్సాహం ఆమె చెప్పదల్చుకున్న వార్తను చెప్పనీయటం లేదు. నవ్వుతూ నిలబడిపోయింది. ఆమె చేతిలోని పుస్తకాన్ని. ఈమె అందుకుని కథ పేరు, పక్క పేజీలోని చిత్రం సమన్వయించి చూసింది.

"ముందొక కథ చదివి పుస్తక మిచ్చేయండి. మిగతావి తర్వాత చదూదురుగాని" అని ఈమెకు చెప్పి, నాకు వేరే చెప్పనవసరం లేదన్నట్టు అదోలా చూసి, వెళ్లిపోయిందామె.

ఈ సంఘటనతో వాతావరణం మారిపోయింది.

"మీరూ ఓ కథ పంపండంటే విన్నారా ?" కొన్ని నిమిషాల దుర్భరమైన నిశ్శబ్దం తర్వాత ఆమె తీక్షణంగా అంది. కోపం అభినయించింది.

నేను మాటాడలేదు. వినోదంగా నవ్వాను. ఆమెకు మరింత చికాకయింది.

"ఈ రాత్రి ఓ కథ రాసి, రేపు పోస్టులో పంపకపోతే నేను మీతో మాటాడేదిలేదు" అని ఆమె అక్కణ్ణించి వెళ్లిపోయింది.

* * *

వారం తిరక్కుండా మరో సంఘటన :

ఆనాడు ఇంటికి రాగానే ఆమె ఎదురొచ్చి ఎమ్. ఒ. కూపను, మూడు పది నోట్లు టేబుల మీద ఉంచి, మౌనంగా నిలబడింది.

నాకు ఆశ్చర్యంతోబాటు ఆత్రుత హెచ్చయింది.

బ్రతకలేక బడిపంతులు అనేది నా అనుభవానికి రాలేదు కాని, బడిపంతులు బ్రతకలేడని ఋజువైంది. ఆత్మగౌరవం విద్యార్థులవల్ల, వ్యక్తిత్వం అధికారులవల్ల నశించిపోయింది.

నాలుగు మాసాలై జీతాలు రాలేదు. నోరమంచైతే ఊరు మంచిదని బడిపంతులు ఏనాడో గ్రహించి ఉండాలి.

అవసరమైతే చేతులు జోడించటానికి నేనేమాత్రం వెనుకాడను. పౌరుషానికి పోతే పస్తు పడుకోవాలి.

ఈ తరుణంలో స్థానిక వర్తకుల సహాయ, సహకారాలకు కృతజ్ఞాలం.

టేబిలుమీదున్న నోట్లవైపు వెర్రిగా చూసి, ఎవరు పంపించారో తెలియకపోయినా, వారిని మనసులోనే అభినందించి, కూపను రెండోవైపున ఉన్న ఎడ్రస్ చదివాను.

మతిపోయింది.

కథ పంపినందుకు కృతజ్ఞత తెల్పుతూ పంపిన పారితోషకమది. ముట్టుకోటానికైనా నాక అర్హతలేదు.

సంగతి విశదమైంది. ఆమె ఈ రూపాయలు ఈమె చేతికెందుకిచ్చిందో నాకు అర్థంకాలేదు.

తర్వాత తెలిసింది.

కళ్లజోడు, ఒక పెన్ను కొనుక్కోవాలని అతనికుంది. కాళ్లజోడు, జరీచీర కావాలని ఆమె అంది. ఇరువురూ రాజీకి రాలేక ఆ రొక్కం ఈమెకందించారు.

"నీ అభిప్రాయం ఏమిటి ?"— నిర్లిప్తంగా అడిగాను.

"ఒక మంచి పెన్నూ, ఒక చీర కొనండి."

నిజానికి నాకీ పెద్దరికం అనవసరం. భేదాభిప్రాయాలున్న ఇద్దర్నీ సమానంగా మెప్పించటం తేలిక్కాదు.

మెప్పించి, మెప్పు పొందటం అతని కర్తవ్యం.

నా అభిప్రాయం తెలియజేశాను.

ఆమెలో అసహనం పెరిగిపోయింది.

ఆ నోట్లను గుప్పిట్లోకి తీసుకుంది : "ఏది చెప్తే మీరు విన్నారు కనుక ! చెప్పగానే ఓ కథ పంపితే, పదో, పరకో— రేపో మాపో వచ్చునా ? ఈ ఇబ్బందిలో ఏ అవసరమైనా తీరును" అని ఆమె క్రోధంతో వెళ్లిపోయింది.

రాత్రి భోజనానంతరం నిద్రపోయేలోగా ఆ దినం విశేషాలు చర్చించటం పరిపాటి. ఏవో కబుర్లు చెప్తూ సందర్భం కల్పించుకుని 'కథ ఎప్పుడు రాస్తారని' ఆమె ప్రశ్నించటం కూడా పరిపాటయింది.

నే నింతవరకూ ఆ ప్రశ్నకు జవాబు ఆలోచించలేదు. సర్వ సాధారణ విషయంగానే పరిగణించాను నేడా ప్రశ్న తీవ్రరూపం దాల్చింది.

ఒక కథకు ముప్ఫయి రూపాయిలంటే ఆమె

దృష్టిలో చాలా హెచ్చు, కథలు రాయటం చాలా తేలిక : ఆమెకుగల ఈ తేలికైన అభిప్రాయం నన్ను చిక్కులో వేసింది

ఒంటిపూట బళ్ళు వేసవిలో బాగానే ఉంటాయి. కాని, ఇంటిపోరువుంటే రాత్రి బళ్ళుకూడా అవసరమనిపిస్తుంది.

మధ్యాహ్నం నిద్రలేచి, కాఫీ తాగుతూ మెల్లిగా అన్నాను : "నాకు కథలు రాయటం రాదు. నీవు రాస్తే, నేను చక్కగా కాపీచేసి నీ పేరున పంపుతాను" అని.

"నాకు చాతనయితే మిమ్మ్మ బ్రతిమాలటం దేనికి ?"

"మరి నేను రాయగలనని ఎలా అనుకుంటున్నావ్ ?"

"మీపాటి చదువు నాకు లేదుగా !"

"చదువుకున్నవాళ్ళంతా కథలు రాయగలరంటావా ?"

"అదంతా నాకు తెలీదు.... నిజంగా మీరు రాయలేరా ?"

రాయలేనని తల ఆడించాను.

ఆమె తీక్షణంగా చూసినంతలో ఆమె ముఖమంతా కోప మలుముకుంది. నిరసనగా వెళ్ళిపోయింది.

టేబిలు మీదున్న పేపరందుకుని మొదటి పేజీ చూస్తున్నాను. సమీపంలో ఏదో నేలపడిన చప్పుడయింది. తలెత్తి చూచేసరికి ఆమె నవ్వుతూ నిలబడింది.

నేల చూసి గతుక్కు మన్నాను. ప్లాస్టిక్ సంచిలో బంధించబడిన పుస్తకాలవి. అవేమిటో నాకు బాగా గుర్తు.

కాలెజీ మేగజైను ఉంది. అందులో నా కథ ఉంది కాలేజీ వాతావరణానికి సంబంధించిన కథ.

పాఠశాల విడిచి కళాశాలకు వెళ్ళడమంటే, బాల్యంనుంచి యౌవనంలోకి ప్రవేశమన్నమాట. ఎవరు కాదన్నా, నాయకీ నాయకులు ఒప్పుకోరు.

మరో పది, పన్నెండు పెద్ద కవర్లు. కథల చిత్తు ప్రతులవి. కాపీచేసే శ్రద్ధలేక అలా ఉండి పోయాయి.

"మిస్. స్వర్ణలత' అనే కథ మాత్రం చక్కటి ప్రతి ఉంది. దాన్ని పంపటంలో అశ్రద్ధ జరిగింది.

ఇవన్నీ ఒక దశాబ్దం వెనుకవి.

1960 లో మూణ్నెల్లు శ్రీమతి పుట్టింట్లో ఉంది. ఆ సమయంలో ఒక నవల రాసేను. పునః పరిశీలన లేక అలా ఉండిపోయింది. అదొక దస్త్రా.

ఈ సరికి నాకుగల అశ్రద్ధ మీా అంచనాకు దొరుకుతుంది.

సరే, శ్రీమతిని వింతగా చూసి నోటమాట రాక అలా ఉండిపోయాను.

ఇపుడేమంటారన్నట్టు ఆమె ప్రశ్నార్ధకంగా చూసింది.

నేను ఓడిపోయాను, నా ఓటమి అంగీకరించాను

ఆమె స్వేచ్ఛ గా గాలి పీల్చింది. నేనిక రచనకు ఉపక్రమిస్తానని ఆమెకు నమ్మకం కలిగి ఉంటుంది

ఆమెకు తెలీదనే నే నింతకాలం అనుకున్నాను, తెలియకూడదనే నా ప్రయత్నం.

సామాను గదిలో కొయ్యపెట్లో వాటిని భద్రపరిచాను ఆ పెట్టె ఎందుకు తెరవాల్సి వచ్చిందో నేను ప్రశ్నించలేదు. కారణం తెల్సుకుని నేను చేసేదేమీా లేదు.

ఆ రాత్రి భోజనానంతరం కుర్చీలో కూచుని పుస్తకం చూస్తున్నాను. ఒక అరగంటలో తెల్ల కాగితాలు, పెన్నుతెచ్చి లాంచనగా అందామె :

"ఇవాళ మంచిది. కథ పూర్తయేవరకూ ఆవలించకూడదు. శ్రీకారం చుట్టండి." అని.

ఇది చిత్రమైన అవస్థ. మెదడు పనిచేయటం లేదు.

నాకు కోపమయిన మాట వాస్తవమే కాని, అసహనంతో కసిరివెయ్యటానికి ఆమె చిన్నపిల్ల కాదు.

గృహిణి, నా ఇంటికి యజమానురాలు !

నేనేమీా చెయ్యలేని పరిస్థితిలో అమాయకంగా చూసేను !

ఆమె చమత్కారంగా నవ్వింది ! !

కలం తీసుకున్నాను. కాగితాల్లోకి చూస్తూ కొన్ని క్షణాలు ఆలోచించాను.

సమస్యలు అందరికీ ఉంటాయి. కొందరికి తీవ్రంగా ఉంటాయి. మానసిక బలహీనతను బట్టి అవి వేధిస్తాయి.

నాకు లేవని అనలేను కాని, ఈ రకమైన సమస్య నే నెప్పుడూ ఎదుర్కొనలేదు. రచన వృత్తిగా పెట్టుకున్నవారు కూడా ఎదుర్కొని ఉండరు. అలా జరిగిఉంటే ఆ రచయితకు నా సానుభూతి

ఈ బాధ అతనొక్కరే అర్థం చేసుకోగలరు

నిట్టూర్పు విడిచి, తల ఎత్తకుండానే, మెల్లిగా అన్నాను :

"భావాలు దొరకటంలేదు. తగిన అవకాశముంటేనే కాని కలం నడవదు." అని.

"ఏమి చిత్రం !.... మీారు పాఠాలెల్లా చెప్తున్నారండీ ? పిల్లలు ఏదైనా ప్రశ్నవేస్తే 'ఇపుడు కాదు, మరొకమారు' అంటారేమిటి ?"

నిజమే, అలా అనకూడదు.

కాని ఇది వేరు, ఆమెకు అర్థంకాదు

పెన్ను తెరచి అరచేతిలో చుక్కలు పెడుతున్నాను. ఆలోచన పోవటంలేదు.

"ఏం పేరు పెట్టమన్నావ్ ?"

"ముందు కథ రాయండి. పేరుకు తొందర్లేదు.... 'పేరులేని కథ' అన్నా తప్పులేదు."

అవును, తప్పులేదు.

కాగితాలు కుదురుగా పెట్టుకున్నాను. నేనేమి రాస్తానోనని ఆమె ఆసక్తిగా నా కలంవైపు చూస్తోంది.

నేటికీ నాకా బలహీనత పోలేదు. పరీక్షలు రాసేటపుడు వాచరు ప్రక్కని నిలబడి ఉంటే, గోళ్ళు కొరుకుతూ కూచునేవాడ్ని అతడది గమనించి, ముందుకు పోయేవాడు.

ఆ మాటే చెప్పాను. ఆమె నవ్వింది.

నేను రాయటం ప్రారంభించాను :

కాలేజీ నుండి వచ్చి డ్రసింగ్ రూంలో. దుస్తులు మార్చుకుంటున్నాను.... డ్రాయింగు రూములో ఫోను పిలిచింది.

రిసీవరు తీసుకున్నాను.

"రాజేశ్వరిని మాస్టారూ ! పరీక్ష పాసయాను. మీాకు ముందు తెలియజెయ్యటం నా కర్తవ్యమని...."

"కంగ్రాచ్యులేషన్స్. వెంటనే రా. ఫ్లాస్కులో కాఫీ ఉంది. నీ కోసం వెయిట్ చేస్తుంటాను...."

"ఎవరీ రాజేశ్వరి ?"

నా కలం ఆగిపోయింది !

ఆమె అడిగిన వెంటనే తలెత్తి చూసేను. ఇందాకటి ఉత్సాహం ఆమెలో లేదు.

"నువ్వే" అన్నాను. ఆమె నవ్వుతుందని ఆశించాను.

కాని సీరియస్‌గా అంది :

"నే నేం పరీక్ష పాసయాను ?.... ఈ ఊళ్లో కాలేజీ ఎక్కడ ఉంది ?" అని.

"అనుకోడాని కేంపోయింది ?"

"ఎందుకీ బడాయిలు !.... మనింట్లో ఫోను ఉందంటే ఎవరైనా నమ్ముతారా ?.... చాలీ చాలని జీతంతో బాధ పడుతుంటే ఫ్లాస్కులూ, కాఫీలు ఎలా వస్తాయి ?.... ఇన్ని అబద్ధాలెందుకు ? ఇవన్నీ నమ్మటానికి అమాయకుల్లేరు. ఈ కథ అచ్చువేసుకోరు. మరొకటి రాయండి.."

నేను నవ్వబోయి ఆమెను చూసి ఆగిపోయాను. ఆమెలో మార్పేమీా లేదు.

ఇదంతా పరిహాస మనుకోటానికి వీల్లేదు.

ఆమె కేమని చెప్పాలో తెలీలేదు.

ఆమె ఆ కాగితం చింపివేసింది.

'థాంక్స్' అనుకున్నాను.

"మిమ్మల్ని మీారు మోసగించుకుంటూ, ఈ కథ చదివే వాళ్లని మోసం చేస్తున్నారు.... ఇందులో ఒక్కటి నిజం లేదు." ఆమె కాగితపు ముక్కలు కిటికీలోంచి వీధిలోకి విసుర్తూ అంది.

"మరి కథ లెలా రాస్తారుటా !" నేను దీర్ఘం తీస్తూ, ఎగతాళిగా అడిగాను.

నాకు నవ్వాగలేదు.

క్షణం తీక్షణంగా చూసి : "బాబూ ! మీా కథకో దండం" అని రుసరుస వెళ్లిపోయిందామె.

* * *

ఒక నెల తిరిగీ తిరక్కుండానే—

పక్కింటాయన రాసిన మరో కథ పడింది.

నా గుండెల్లో మరో రాయి పడింది.

36 వ పేజీ చూడండి



అందుకే 'శారదాఆక్టు' వచ్చింది! చిన్నప్పుడే పెళ్లిళ్లుచేస్తే ఈలాగే ఉంటుంది... వరస...!

[illegible]టికి పోవటమంటే బెంగగానే ఉంది. బజా రంతా తిరిగి, బాగా పొద్దుపోయాక ఇల్లు చేరాను.

వెళ్తూనే కుర్చీలో వాలిపోయాను.

ఆమె నవ్వుతూ ఎదురైంది.

నా నుదురు ముడతలు పడింది.

ఏదో చెప్పబోయి, ఆమె ఆగిపోయింది.

ఆమె చెప్పేది నాకు తెల్సు. వినటం ఇష్టం

# మీరూ ఓకథ రాయండి!

21—వ పేజీ తరువాయి

లేక మొహం తిప్పుకున్నాను.

ఆమె కుశల మడిగింది.

తలనొప్పిగా ఉందన్నాను.

జ్వరముందేమోనని చెయ్యివేసింది.

నేను నవ్వబోయి ఊరుకున్నాను.

తర్వాత కాస్సేపు మురిపించుకుని, విస్తరి పూర్తి చేశాను.

గదిలో నేను పేపరు చూస్తుండగా, ఆమె వచ్చి ఎదురుగా కూచుంది.

"మీ కిక శ్రమివ్వ దల్చుకోలేదు.... నేను కథ పంపించాను." అందామె.

కొన్ని క్షణాలు విస్మయంలో ఉండిపోయాను.

ఆ మాటలు ఒకసారి నెమరు వేసుకున్నాను. నమ్మటానికి మరికొన్ని క్షణాలు పట్టింది.

ఇంకా నాకు ఆశ్చర్యంగానే ఉంది.

"అవును, నిజంగా పంపించాను."

ఆమె కథ రాసింది !

నాకు కలగా ఉంది, కాని కల్ల కాదు.

నా ఉత్సాహాన్ని దాచుకోలేకపోయాను :

"కథ పేరేమిటి ?" అని ప్రశ్నించాను.

ఆమె బదులు చెప్పకుండా నవ్వింది. జవాబు కోసం నే నెదురు చూస్తున్నాను.

నాలో ఉత్సాహం, ఆశ్చర్యం మిళితంగా ఉన్నాయి.

ఆమె నెమ్మదిగా అంది : "స్వర్ణలత" అని.

తెల్లబోయాను.... ఆమె కింత ఆలోచన కలిగినందుకు వింతగా ఉంది.

"ఆ కథ నీ కెలా నచ్చిందీ ?" ఆ కథేమిటో కాస్త గుర్తుకు రాగానే ప్రశ్నించాను.

"పక్కింటాయన చదివి బాగుందన్నారు.... అతనే పోస్టు చేశారు."

* * *

ఒక వారం గడిచింది.

ఆ సాయంత్రం ఇంటికి తిరిగి—వస్తూ మార్కెట్టులో మల్లెలు చూశాను.

తెల్లటి పువ్వులు నాకు ప్రీతి వాటి పరిమళం ఒక ప్రత్యేకత.

తలుపు తీస్తూండగనే పొట్లం కనిపించేలా పట్టుకున్నాను.... గమనించనట్టు ముభావంగా వెళ్లిపోయిందామె.

"పువ్వులు తెచ్చాను." ఆమెకు వినిపించాలని గట్టిగా అన్నాను.

బదులు రాలేదు.

వంటగదిలోకి వెళ్లి మళ్లీ చెప్పాను.

కనీసం నన్నామె చూడనైనా లేదు.

నేను మౌనంగా గదిలోకి వచ్చాను. . కారణం ఊహిస్తున్నాను.

బహుశా, అతని కథ మరొకటి పడేలా ఉంటే, నేను ఇల్లు మారిపోవటం మంచిది. ఆ పరిసరాలు నాకు సరిపడవు.

దుస్తులు మార్చుకుంటూండగా, టేబిలు పైన ఒక ఉత్తరం కనిపించింది. గదిలోకి రాగానే ఎదురుగా కనిపించే పద్ధతిలో ఉంది.

అది పత్రికా సంపాదకులు రాసిన ఉత్తరం.

అనుమానిస్తూ చిరునామా చూశాను. నా పేరున ఉంది.

"సాధ్యమైనంత త్వరలో మీ కథను తిప్పి పంపటానికి ప్రయత్నించగలం."

ధన్యుణ్ణి !

తాత్కాలికమైన విశ్రాంతి లభింపజేసినందుకు సంపాదక మహాశయులకు నేను నిజంగా ఋణపడి ఉన్నాను. ★

శాండిల్‌వుడ్ ఆయిల్, సౌందర్యపోషకద్రవ్యములతో కూడిన



పరిమళ

శాండల్ టాల్కం పౌడరు

• మంచిగంధపుసువాసనలను వెదజల్లును.
• మృదువుగనుండి, చల్లదనమునిచ్చును.
• మొటిమలు, మచ్చలుపోగొట్టును.
• పొలీతనైన బాటిలులో పాక్ చేయబడినది.

మట్టుపల్లి గోపాలకృష్ణమూర్తి, బి.కాం;

మాన్యుఫాక్చరర్స్ రిప్రజెంటేటివ్స్, గుంటూరు 1.

## మిల్క్ ఆఫ్ మెగ్నీసియా అంటే ఏమిటి?

అది మెగ్నీసియం హైడ్రాక్సైడ్ యొక్క ఎమల్షన్—పిత్తమును అరికట్టి, విరోచనకారిగా పనిచేసి, సకల విధములగు గ్యాస్ట్రిక్ పరిస్థితులను మాన్పుటకు విరివిగా వాడబడుచున్న పదార్థము.

మిల్క్ ఆఫ్ మెగ్నీసియాకు మెగ్నీసియం హైడ్రాక్సైడ్ మిక్చరు బి. పి., మెగ్నీసియా మాగ్మా యూ. ఎస్. పి., క్రీం ఆఫ్ మెగ్నీసియా బి. పి., మొదలగు పేర్లు గూడా ఉపయోగిస్తారు. దానికి ఏ పేరు పెట్టినా, అసలు పదార్థము ఒక్కటే. ఎల్లరు అంగీకరించే ఫార్మకోపియాలో విధించిన కఠిన సూత్రాలను, ప్రమాణాలను అనుసరించియే ఇది తయారుచేయబడుతుంది. వ్యాపార సరళి కొరకు ఒక పేరు పెట్టి మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను అమ్మినప్పటికీ, ఆ వస్తువు నాణ్యత ఎంతమాత్రము తగ్గుట గాని, హెచ్చుటగాని జరుగదు. దానిని తయారుచేయువారిని గుర్తించుటకు మాత్రమే ఆ పేరు పనికొస్తుంది.

కాని, వాడుకదారుని మనస్తత్వము ప్రకారము ఈ వ్యాపార నామమునకు ముఖ్యత ఏర్పడుతుంది. ఏమంటే, ఎల్లరు మంచిదిగా ఎరిగిన పేరు దానిని తయారుచేయువారి నిజాయితీని గూర్చి వాడుకదారునికి వలసిన హామీ నిస్తుంది. అందువలననే లెక్కకు మిక్కుటమగు వాడుకదార్లు ప్రతిరోజు MandH మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను కొంటున్నారు. అది యునైటెడ్ స్టేట్స్ ఫార్మకోపియాలోని సూత్రాల ననుసరించి తయారుచేయబడి, ఉత్పత్తివిధానంలో ప్రతిమెట్టు వద్ద దాని నాణ్యత కొరతపడకుండ పరీక్షింపబడి, స్వచ్ఛతలోను, పవిత్రతనములోను సంపూర్ణ దోషరహితముగ నుండుటయేకాక, అన్నిటికన్న మిన్నగ, తదితర MandH ఫార్మస్యూటికల్ వస్తువులవలె ఔషధ క్షేత్రంలో ఏభై ఏండ్లకు పైగా గడించిన అనుభవము దీనినంటియుండుట తటస్థించినది.

మార్టిన్ అండ్ హారిస్ ప్రై॥లి॥

రిజిస్టర్డ్ ఆఫీసు : మర్కెంటైల్ బిల్డింగ్స్, లాల్‌బజారు, కలకత్తా-1